నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరీషా

విశాలాంధ్ర-మందస : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పడిన వర్షాలకు నీట మునిగిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని, నిబంధనలు విధించకుండా ధాన్యం సేకరించాలని టీడీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. శుక్రవారం మండలం రంగనాథపురంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అలుగాలం రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో తుఫాన్ రూపంలో ఉపద్రవం ముంచుకొచ్చిందని, దీనివలన నియోజకవర్గంలో అనేక మంది రైతుల పంటలు దెబ్బ తిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన పంటలకు, రంగు మారిన ధాన్యంకు ప్రభుత్వం నష్టపరిహారంను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు దుర్యోదన, బి.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి బమ్మిడి కర్రెయ్య, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, తెలుగు యువత అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్, జిల్లా బి.సి సెల్ కార్యదర్శి సిర్ల క్రిష్ణారావులు పాల్గొన్నారు.

మిచౌంగ్ బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలి

దెబ్బతిన్న పంటలను వామపక్ష నాయకులు పరిశీలన

విశాలాంధ్ర-పలాస : బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ వలన పంటలను దెబ్బ తిన్న బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని వామపక్ష నాయకులు కోరారు. శుక్రవారం పలాస నియోజకవర్గంలో దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ పలాస నియోజకవర్గ కన్వీనరు చాపర వేణుగోపాల్, సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ వంకల మాధవరావు, అఖిల భారత వ్యవసాయ కిసాన్ మహాసభ జిల్లా కన్వీనరు మద్దిల రామారావులు మాట్లాడుతూ ఇప్పటికే కరువు పరిస్థితుల్లో వర్షాలు లేక పంటలు పండక రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారని, కొంత మందికి అరకొర పంటలు రావడంతో మోటారు ఇంజన్లుతో నీరు పెట్టి పెట్టుబడులు పెట్టడంతో ఖర్చులు అధికమయ్యాయని అన్నారు. మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా కష్టాల్లో ఉన్న రైతులకు మిచౌంగ్ తుఫాన్ రూపంలో చేతికి అందిన కొంత పంట నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పండిన వరి 15శాతం పంట కూడా వర్షాలు కారణంగా చెలన్ని నేల పడి ధాన్యం తడిసి రంగు మారాయని, వాటిని ఎటువంటి మాయ ఎంచకుండా మిల్లర్లు మద్దతు ధరకే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం అధికారులు అందుకు తగిన బాధ్యత తీసుకోవాలని, అలాగే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేసి ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోతనపల్లి బాలరాజు, సోమేశ్వరరావులు పాల్గొన్నారు.

రీసర్వేకు సహకరించండి : తహశీల్దార్ చలమయ్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న, జగనన్న భూ హక్కు పత్రం, రీ సర్వే కు రైతులు సహకరించాలని సంతబొమ్మాలి మండలం తాసిల్దార్ జి. చలమయ్య అన్నారు. శుక్రవారం కొల్లిపాడు, గోవిందపురం రెవెన్యూ గ్రూపుల్లో కల సచివాలయాల్లో ఇప్పటివరకు జరిగిన భూ సర్వే సంబంధించిన వివరాలను రైతుల సమక్షంలో తెలియజేశారు. రైతులు సంబంధించిన భూములు వివరాలు సరిగ్గా ఉన్నాయా, లేవా చూసుకోవాలని సంబంధిత విఆర్వోలుకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులకు భూములు సంబంధించి9(2) నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భూ రీ సర్వే ఆర్పీ ఐ, పిరియ రమణమూర్తి, హరిబాబు, సర్వేయర్లు, పంచాయతీ సర్పంచ్ లు రెయ్యి రామిరెడ్డి, గొరుసు సవరయ్య, ఎంపిటిసి బొంగు కొండయ్య రైతులు పాల్గొన్నారు.

కులగణన నియమ నిబంధనల ప్రకారం చేయాలి : జడ్పీటీసీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన కులగణన ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు చేయాలని సంతబొమ్మలి మండలం జడ్పిటిసి పాలవసంత రెడ్డి అన్నారు. శుక్రవారం సంతబొమ్మాలి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల ఆధ్వర్యంలో కులగణనపై సచివాలయ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసినప్పుడు కులగణన చేసే సమయంలో గ్రామాల్లో ఆయా ప్రతినిధులు సమక్షంలో కులాలకు సంబంధించి సమాచారం తీసుకోవాలని జడ్పిటిసి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబురావు, వివిధ పంచాయతీలు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులైన పిల్లలకు ఐ .ఈ .ఆర్ .పి .లు లమ్మత కృష్ణారావు,అరుణ్ కుమార్ వివిధ రకాలైన ఆటలు,చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి పాల్గొన్నారు.హాజరైన దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించవలసిన అవసరాన్ని వివరించారు.ఆటలు,చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- జెడ్పి చైర్పర్సన్ పిరియా విజయమ్మ

విశాలాంధ్ర-కవిటి: గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జెడ్పి చైర్పర్సన్ పిరియా విజయమ్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సహలాలపుట్టుగ పంచాయితీ పరిధిలో బొగియాపుట్టుగ గ్రామంలో 2.5 లక్షల రూపాయలతో జీజీఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన సామాజిక భవనం ను జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయమ్మ, శాసనమండలి సభ్యులు నర్తు రామరావు తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎం పి పి ప్రతినిధి కడియాల ప్రకాష్,సీడాప్ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి,ఇచ్ఛాపురం పి ఎ ఎస్ ఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్మన్ ప్రతినిధి పిలక సంతు, బద్రి ప్రకాష్, సర్పంచ్ లక్ష్మి రవి ప్రధాన్, ఎంపీటీసీ బడ్డాయి దమయంతి మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ భీమా ఎమ్మెల్యే కృష్ణదాస్ అందజేత

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో వజ్రమ్మ పేటకు చెందిన ముద్దాడ వెంకటరమణ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా, ఆయన తల్లి, సరస్వతికి శుక్రవారం ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ వైఎస్ఆర్ భీమా ఒక లక్ష రూపాయలు చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఎవరైనా ప్రమాదవశాత్తు, సాధారణంగా మృతి చెందితే వారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి భీమా పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బుర్లల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, వైసిపి ప్రతినిధులు, చింత రామారావు, బుద్దల రాజశేఖర్, నేతింటి సింహాచలం, డేవిడ్, లక్ష్మణరావు, కోటిపల్లి శ్రీనివాసరావు, పంచాయితీ ఈవో, ఎస్.చిన్నారావు పాల్గొన్నారు.

తుఫాన్ బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలి

సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మిచౌంగ్ తుఫాన్ బాధిత రైతులకు ఎకరాకు ముప్పై వేలు నష్ట పరిహారం చెల్లించి తక్షణమే ఆదుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి డిమాండ్ చేశారు.శుక్రవారం శ్రీకాకుళం మండలం ఒప్పంగి రెవెన్యూ గ్రామంలో నెలకొరి నీటిమట్టమైన వరి పంటను పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాలో ఈ యేడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. వంశధార కాలువల ద్వారా చివరి భూములకు సాగునీరు అందించుటలో ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ ప్రభావంతో మూడు రోజులు కురిసిన వర్షాలకు వరి చేను నీటి మునిగి కుల్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కోత కోసిన వరి చేను కుప్పలు వేసినప్పటికీ తడిచి ముద్ద అయ్యిందని అన్నారు.వారం పది రోజుల వరి కోత ఆలస్యం అయ్యినందున ఉన్న కొద్దిపాటి వరి పంట నేల రాలిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు న్నారు.తుఫాన్ బాధిత రైతులకు ఆదుకొనుటకు ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి,మినుము,పెసర,వేరు శనగ,మొక్క జొన్న,ఉల్లి తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు.ఎకరా వరి పంటకు ముప్పై వేలు,వాణిజ్య పంటలకు యాభై వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రబీ పంటలు సాగు చేయుటకు సాగు నీరు అందించి, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని కోరారు.పంటల బీమా పథకం అమలు చేసి బ్యాంకు రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పనులు కల్పించి,దినసరి వేతనం రూ.600లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతు యర్రయ్య, జి.రామకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ముడిదాన భాస్కర రావు,బి.సరస్వతి, మత్స్యకార్మిక సంఘం నాయకులు నాగుల తవుడు, ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆవేదన... జీతాల కోసం ఎదురుచూపు

విశాలాంధ్ర-రణస్థలం : సంవత్సరాల నుంచి జె.ఆర్. పురం పంచాయతీలో 12 మంది పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని, నెల వచ్చేసరికి మా పారిశుద్ధ్య కార్మికుల జీతాల కోసం అధికారులు సర్పంచులు దగ్గర భిక్షాటన చేయవలసి వస్తుందని, జె.ఆర్.పురం పంచాయితీ ఆదాయం, 14వ ఆర్థిక సంఘం నిధులు 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫైనాన్స్, ఇంటి పనులు, రిజిస్ట్రేషన్ అయితే పంచాయతీకి 2శాతం మొత్తం కలిపితే, సంవత్సరానికి రూ. 80లక్షల వరకు, జె.ఆర్.పురం పంచాయతీ ఆదాయం వస్తుందని, 50శాతం నిధులు పారిశుద్ధ్యనికి ఖర్చు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు, పంచాయితీకి ఇంత ఆదాయం వచ్చినప్పటికీ, మా పారిశుద్ధ్య కార్మికుల జీతాలు దగ్గరకు వచ్చేసరికి భిక్షాటన చేయవలసి వస్తుందని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ప్రతి నెల సర్పంచుల దగ్గర అధికారుల దగ్గర బిక్షాటనే మాకు శరణ్యం అవుతుందని, 2022వ సంవత్సరంలో ఒక్కొక్క పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.6వేలు చొప్పున ఇచ్చేవారు 12మంది పారిశుద్ధ్య కార్మికులకు, వీరిలో, గ్రీన్ అంబాసిడర్స్, స్వచ్ఛభారత్ తరపున, ఆరుగురుకు, జీతాలు అందేవి.. మిగతా వారికి, పంచాయతీ నుంచి ఇచ్చేవారు, సంవత్సరానికి 70 నుంచి 80 లక్షల గల పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు భిక్షాటన చేసుకునే పరిస్థితి నెలనెలకు సంక్రమిస్తుందని ఆవేదన చెందుతున్నారు.

'కరోనా'లో సంక్షేమ పథకాలందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: ప్రపంచంలోని ప్రజల ప్రాణాలను హరించిన కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్రంలోని నిరుపేద లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలో దేశవానిపేట సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే, కృష్ణదాస్ మాట్లాడుతూ 2019వ సంవత్సరం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానంలో భాగంగా సంక్షేమ పథకాలు గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా పేద లబ్ధిదారులకు అందించారని, కరోనా నుండి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రాష్ట్రంలో అత్యధికంగా ప్రభుత్వ ఆక్సిజన్ కేంద్రాలను ఏర్పాటు చేసారని, కరోనా కాలంలో హైదరాబాద్‌లో కూర్చొని, రాష్ట్ర ప్రజల కష్టంలో పాలుపంచుకోలేని ప్రతిపక్ష నాయకులు నేడు వైసిపి ప్రభుత్వ పాలనను విమర్శించటం హాస్యాస్పదంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, రావాడ మోహనరావు, చింతు చిన్నప్పన్న, బుద్ధల రాజశేఖర్, డేవిడ్, అంధవరపు పాపారావు, కోటిపల్లి శ్రీనివాసరావు, ఎంపిడివో, బి.మధుసూధన రావు, పంచాయితీ ఈవో, సవర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అన్నివర్గాల వారికి న్యాయం

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా సమస్యలకు మోక్షం - స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : పేదప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం సరుబుజ్జిలి మండలం సిందువాడ సచివాలయం పరిధిలోని మూల సవలాపురం, తురక పేట, వ్యాసులపేట గ్రామాలలో స్పీకర్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలో గల ప్రజానీకంతో ఆయన మమేకమయ్యారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ఒకొక్క లబ్ధిదారునికి ఎంతమేరకు ఆర్థిక సహాయం అందిందో వివరించారు. స్థానికంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలేమైనా ఉంటే తనకు నేరుగా చెప్పండని పలువురిని అడిగారు. తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టిలో పెట్టారు. వాటిని అప్పటికప్పుడే పరిష్కరించేలా చొరవ చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేసే రైతన్నలకు చేదోడుగా నిలుస్తున్నారన్నారు. ముందుగా ముల సవలాపురం గ్రామంలో సుమారు రూ. 50 లక్షల నిధులతో, సుమారు రూ. 9 లక్షలతో తురకపెట కాలనీలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కె వి జి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, మండల సచివాలయాల కోఆర్డినేటర్ రవికాంత్, వైస్ ఎంపీపీ శివానంద బాబు, బి సి సెల్ డైరెక్టర్ ముదాడ్ల రమణ, ఎస్ సి సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బద్రి రామారావు, స్థానిక నాయకులు సిరిపల్లి శ్రీనివాసరావు, గదిలి రమణమూర్తి కనపల ఎర్రయ్య, కర్రి గణేష్, మీసాల మురళి, కోరాడ గంగన్న, ఈగల నాగరాజు, గదిలి రమణ, బె%శీ%డి పూర్ణ, బెండి శ్యామలరావు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఏ ఐ కే యం యస్ నాయకులు ప్రకాశరావు, బాలకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర-పలాస : శ్రీకాకుళం జిల్లాలో మిచౌంగ్ తుపాన్ వల్ల సంభవించిన భారీ వర్షాలకు రైతాంగానికి అపార నష్టం వాటిల్లిందని నష్ట పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాశరావు, శ్రీకాకుళం జిల్లా కమిటీ నాయకులు గొరకల బాలకృష్ణ డిమాండ్ చేశారు.శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఒకవైపు నీరు లేక అష్ట కష్టాలు పడిన రైతులకు ఇప్పుడు తుఫాను రూపంలో వచ్చిన వర్షం కోలుకోలేని దెబ్బతీసిందన్నారు.కరువు కాటుకీ, తుఫాను ధాటికి బలైన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ముంపులోనే పొలాలు, వరి ఓవులు ఉన్నాయని, ధాన్యం కొనేవారి కోసం రైతుల ఎదురు చూపులతో నిరీక్షిస్తున్నారని అన్నారు. వరి, శనగ, పెసర, కంది, మొక్కజొన్న, మినప, మిరప, పొగాకు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయనీ, పొలాల్లో నీరు నిల్వ ఉండిపోవడంతో పంట ఎందుకూ పనికి రాదని పలువురు రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లాల్లోనూ, రోడ్లపైనా ఆరబోసిన ధాన్యం తడిచి ముద్దవ్వడంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉన్నారు. పడిపోయిన పంటలను నెలబెట్టుకొని, తడవగా మిలిగిన ధాన్యాన్ని కాపాడుకొనే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. వర్షాలకు తడిచి పోయిన వరి పంటను ఆరబెట్టుకుంటున్నారనీ ఆదుకొనే వారి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. శ్రీకాకుళం, టెక్కలి, పలాస రెవిన్యూ డివిజన్ల పరిధిలో కురిసిన భారీ వర్షాలకు వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందనీ వేలాది ఎకరాల్లో వేసిన వరి పంటలు దాదాపు కోతలు పూర్తయి అధిక శాతం పనులతోనే ఉందనీ ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు ఇవన్నీ నేలపై తేలుతున్నాయని, పంటను కాపాడుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. గత మూడు నెలలుగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా వర్షాలు లేని పరిస్థితుల వల్ల పలాస, టెక్కలి డివిజన్లో వేలాది ఎకరాల్లో పంట నాశనమైందనీ, మిగిలిన పంటను కాపాడుకునేందుకు అన్నదాతలు చెరువులు ఇతర నీటి వనరులను ఆశ్రయించి కాపాడుకుంటే అది కూడా భారీ వర్షాలకు నేల మట్టమయ్యిందని అన్నారు.

రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలు కండి

- రక్తదాన కార్యక్రమంలో పాల్గొందాం, పలువురికి ఆదర్శంగా నిలుద్దాం - కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : విపత్కర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కాపాడుదామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. రక్తదాన కార్యక్రమంలో పాల్గొందాం, ఇతరులకు సాయంగా నిలుద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. శ్రీకాకుళం పట్టణంలోగల హెచ్.డి.సి.ఎఫ్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతీ సంవత్సరం బ్యాంకు వారి సేవా కార్యక్రమాలలో భాగంగా డిసెంబర్ రెండవ శుక్రవారం దేశవ్యాప్తంగా హెచ్.డి.సి.ఎఫ్ బ్యాంకులలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా నిర్వహించిన ఈ రక్తదాన కార్యక్రమాన్ని కలెక్టర్, రెడ్‌క్రాస్ అధ్యక్షులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బ్యాంకు సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించారు. సురక్షితమై, నాణ్యమైన రక్తాన్ని అవసరమైనవారికి అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడు తున్న రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలిపారు. సుదీర్ఘకాలం పాటు వ్యాధిగ్రస్థులైనవారికి క్రమం తప్పకుండా రక్తం అవసరమవుతూ వుంటుంది. కాబట్టి బ్లడ్ బ్యాంకుల్లో తగిన నిల్వలు వుండేలా చూసే బాధ్యత అందరిమీదా వుందని ఆయన వివరించారు. రక్తదాన కార్యక్రమాలు విరివిగా ఏర్పాటు చేయడంద్వారా, రక్తదాన విశిష్టతను ప్రజలకు వివరించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచాలని స్వచ్ఛంద సంస్థలను ఆయన కోరారు. ఈ శిబిరంలో సుమారు 40 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. రక్తదాతలను అభినందించి మెమెంటోలతో పాటు సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఓ కె.బాలమాన్ సింగ్, రెడ్‌క్రాస్ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు, సభ్యులు శ్రీకాంత్, చైతన్య, బ్యాంకు మేనేజర్ ఎ.శేఖర్, క్లస్టర్ హెడ్ నర్రా ప్రసాద్, యూనిట్ హెడ్ శశిధర్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం కోసం మరో పోరాట రథయాత్ర

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి

విశాలాంధ్ర-ఆమదాలవలస : బీసీలకు రాజ్యాధికారం వచ్చేందుకు మరో స్వాతంత్ర్య పోరాటం అవసరమని పోరాట రథయాత్రను ఆముదాలవలస లో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర జరుగుతుందని విజ్ఞులు ఆలోచన చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఆమదాలవలస లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో బీసీల రాజ్యాధికారం కోసం మరోసారి స్వతంత్ర పోరాట రథయాత్ర శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు మాట్లాడుతూ బీసీలకు 90 అసెంబ్లీ 13 పార్లమెంట్ స్థానాలకు రాష్ట్ర రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని జాతీయ పార్టీలు 275 పార్లమెంట్ స్థానాలను బీసీలకు సీట్లు కేటా యించాలని ప్రకటించి, మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీలకు మహిళా సబ్ కోటా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం జనగణలో కులగణన చేపట్టాలని బీసీలకు చట్టసభలో 50% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా పోరాట రథయాత్ర చేస్తుందని నేడు ఆముదాలవలసలో ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించి మద్దతు కోరారు. పోరాట రథయాత్రకు మద్దతు తెలిపారు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, జాతీయ కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్, అధ్యక్షురాలు వై నూకానమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ కన్వీనర్ ఆవుల నర్సింగరావు స్టేట్ ప్రచార అధ్యక్షులు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు పిట్ట చంద్రపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బనవ షణ్ముఖరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కినేని సాయిరాం, బిసి నాయకులు అమీరుల్లా బేగ్ సీతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసు తదితర నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులకు రెడ్‌క్రాస్ చేయూత

దోమ తెరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తూరు : శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సొసైటీ కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయితీలోని గిరిజన గ్రామాలు కొత్తగూడ, దాపాలగుడ, కాకరగూడ గ్రామాల్లో గిరిజన కుటుంబాలవారికి దోమ తెరలు, దుప్పట్లను శుక్రవారం పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు చిన్మయ, సత్యనారాయణ, పోగిరి రవిల అధ్వర్యంలో గిరిజన కుటుంబాల ఇంటింటికీ వెళ్లి వీటిని అందజేశారు.

కాంగ్రెస్‌లోకి డా.జీవితేశ్వరరావు

విశాలాంధ్ర-పలాస : ప్రముఖ వైద్యులు జీవితేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు శుక్రవారం విజయవాడ బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్ష సేవకు అందించేందుకు తాను కాంగ్రెస్‌లో చేరుతున్నానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఎంతో మంది సీనియర్ రాజకీయ నాయకులకు కాంగ్రెస్ పార్టీ వేదికగా నిలిచిందని, జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేరడం గర్వంగా ఉందని అన్నారు.

10న విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-సోంపేట : మండలం బుషాభద్ర సబ్‌స్టేషన్ పరిధిలో బుషాభద్ర, బాతుపురం, రామకృష్ణాపురం, సుంకిడి, మాకన్నపురం, విక్రంపురం, ఎంజీపురం తదితర గ్రామాలకు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సోంపేట అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యాన్ దగ్ధం

ప్రయాణికులు సురక్షితం

విశాలాంధ్ర-ఎచ్చర్ల : పూసపాటి రేగ నుంచి శ్రీకాకుళం వైపు వస్తున్న ఓ వ్యాన్ చిలకపాలెం సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం దగ్ధమయింది. ముగ్గురు ప్రయాణికులను ఎక్కించుకొని వ్యాన్ తో డ్రైవర్ శివ వస్తుండగా చిలకపాలెం ఫ్లై ఓవర్ పై వ్యాన్ నుంచి ఒక్కసారిగా దుర్వాసన వచ్చింది. దీంతో వ్యాను పక్కన నిలిపి ప్రయాణికులు దింపేసిన కొద్దిసేపటికి మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం లేనప్పటికీ వ్యాన్ మొత్తం దగ్ధం కావడంతో డ్రైవర్ శివ లబోదిబోమంటున్నాడు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు ఈ వ్యాను తమ కుటుంబానికి జీవనాధారం అని డ్రైవర్ పేర్కొన్నాడు ఈ మేరకు ఎచ్చర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నామని ఎస్పీ జి.ఆర్ రాధిక అన్నారు. శుక్రవారం నిర్వహించిన పోలీసు ఫెరేడ్ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన పోలీసు సంక్షేమ దివాస్ కార్యక్రమంలో సిబ్బంది వ్యక్తిగత శాఖాపరమైన సమస్యలు తెలుసుకుని వాటిపట్ల సానుకూలంగా స్పందించారు. సిబ్బందికి వారాంతపు సెలవును క్రమ పద్ధతిలో అమలు చేయాలని అధికారులకు సూచించారు సాయుధ పోలీసు సిబ్బంది నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టీపీ విటలేశ్వర్, జె.తిప్పేస్వామి, డిఎస్పీలు సిహెచ్ జివి ప్రసాద్, కె.శ్రీనివాసన్, ఆర్ఐ ఉమామహేశ్వరరావు ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

బిసీలకు 90 అసెంబ్లీ, 13 పార్లమెంటు స్థానాలు ఇచ్చినవారికే మద్దతు

బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంగళరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : 2024లో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో 90 అసెంబ్లీ, 13 పార్లమెంటు స్థానాలు బిసీలకు కల్పించిన వారికే బిసీల మద్దతు ఉంటుందని బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లంక వెంగళరావు అన్నారు. ఇచ్ఛాపురం నుంచి తిరుపతివరకు నిర్వహిస్తున్న బిసీ రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర్యపోరాటం రథయాత్రలో భాగంగా శుక్రవారం బిసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోయిన గోవిందరాజులు ఆధ్వర్యంలో రెండవరోజు కోటబొమ్మాళిలో ప్రారంభించారు. అంతకుముందు స్థానిక గోవిందరాజులు వైశ్య కళ్యాణమండలంలో ఆయన స్థానిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బిసీ సంక్షేమం కోసం బిసీలు ఎక్కువగా ఉన్న 100 నియోజకవర్గాల్లో 40 రోజులు పర్యటించి, బిసీలకు అవగాహన కల్పించి చివరిరోజు తిరుపతిలో అన్ని రాష్ట్రాల బిసీ నాయకులతో భారీ బహిరంగ సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. బిసీలు రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర అన్ని పార్టీల నాయకులు ఎన్నికలు ముందు బిసీలకు అవిచేస్తాం, ఇవిచేస్తాం అని చెప్పి తీరా బిసీల ఓట్లుతో గెలిచిన తరువాత బిసీలకు పట్టించుకోవటంలేదని, చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీలకు లాగే బిసీలకు రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బిసీలకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి. బీసీ మంత్రిని నియమించాలని, ప్రస్తుత ప్రభుత్వం బిసీలకు కార్పోరేషన్లు ఇచ్చి వాటిని నిధులు మంజూరు చేయటలేదని, వచ్చే ఎన్నికల్లో కేంద్రప్రభుత్వం 275 పార్టీ మెంటు స్థానాలను బిసీలకు ఇవ్వాలని ఆయన సూచించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బిసి అనగారిన మహిళలుపై దాడులు, పోరాటిన వారిపై కేసులు పెడుతూన్నారని విమర్శించారు. బిసీలకు హక్కులకు కల్పించాలంటూ అనేక సార్లు ఢిల్లి జంతర్‌మంతర్ వద్ద అనేక నిరసన కార్యక్రమాలు

నిర్వహించినా ఢిల్లి పెద్దలకు చీమకుట్టినట్లైన లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. బిసీలకు చిన్నచిన్న నామినేటెండ్ పదవులు కట్టబెటిట వారి చెప్పుచేతల్లో నడిపించుకుంటున్నారని ఆయన విమర్శించారు. 1935లో కుల గర్జన నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం మళ్లి ఇప్పటివరకు నిర్వహించలేదన్నారు. బిసీ కులాల్లో ఎక్కువ శాతం యాచకులు, సంచార జాతులు, అంటరాని వారు ఉన్నారని ఉప్పటికీ వారి జీవన విధానంలో ఎటువంటి మార్పులు రాలేదని అందుకోసమే జాతీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ యాత్ర చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు రావుల నర్సింహరావు, జిల్లా బిసీ అధ్యక్షుడు చంద్రపతిరావు, బిసీ యువజన ప్రచార కార్యదర్శి అళ్ళ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో రాష్ట్ర భవిష్యత్ : డి.సి.సి అధ్యక్షులు పేడాడ

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర భవిష్యత్ కాంగ్రెస్ పార్టీతోనే ముడిపడి ఉందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని డి.సి.సి అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ జీవితేశ్వరరావు ఆసుపత్రి ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని, ఇప్పటికీ ప్రజలు భావిస్తున్నారని, అయితే తప్పు చేసిన పార్టీయే సరిదిద్దుకునేందుకు భవిష్యత్‌లో అవకాశం వస్తుందని అన్నారు. విభజన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ అమలు చేయలేదని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు, పోలవరం జాతీయ ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్ వంటి సమస్యలు కాంగ్రెస్ పార్టీ నాడు ఇచ్చిన హామీలను కేంద్రంలో అధికారంలోకి వస్తే వాటిని నేరవేరుస్తుందని అన్నారు. అందు కోసం రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను నిలబెడు తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పతనానికి అవకాశవాద నాయకులే కారణమని, పార్టీ పునర్జీవనంనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పలాసకు చెందిన డాక్టర్ జీవితేశ్వర రావు దివంగత

కాంగ్రెస్ నేతలు అప్పయ్యదొర, డాక్టర్ విశ్వనాథం సహచర్యంతో కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఉండేవారని, ఆయనను పార్టీలోకి రాష్ట్ర డి.సి.సి అధ్యక్షులు రుద్రరాజు ఆదేశాల మేరకు పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఈ నెల 9వ తేదీన విజయవాడలో డాక్టర్ జీవితేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలిపారు. సమావేశంలో ఎస్.శ్యామసుందరరావు, హేమారావుచౌదరి, సురేష్, వెంకటరావు, వెంకటాచలంలు పాల్గొన్నారు.

ఏ.పి.ఎస్.ఎస్.డి.సి మెగా ఉద్యోగ మేలాకు భారీ స్పందన

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా నగరంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకి 15 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యి ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనిలో 508 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో మొత్తం 221మంది వివిధ కంపెనీలలో ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పిబి సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్వ్యూకి హాజరయి ఎంపిక అవ్వని అభ్యర్థులు స్కిల్ హబ్స్ ట్రైనింగ్‌లో చేరి వారి నైపుణ్యాలను పెంచుకొని తదుపరి వారు నిర్వహించే జాబ్ డ్రైవ్స్‌లో పాల్గొని ఉపాధి సంపాదించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. జిల్లాలో 8 నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒక్కొక్కటి చొప్పున 8 స్కిల్ హబ్స్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వం వారు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ఇండస్ట్రీలో ఉన్న డిమాండ్ ఆధారంగామార్కెట్ ఆధారంగా నియోజకవర్గం వారీగా ఉన్నటువంటి రిసోర్సెస్‌ని బేస్ చేసుకొని ఈ స్కిల్‌హబ్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కావలసిన మౌలిక సదుపాయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, క్లాస్‌రూము, ల్యాబ్స్ ఆధునికరణ చేసి ప్రభుత్వం చొరవతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పదవ తరగతి నుంచి ఆపై చదివినటువంటి వారు ఈ కోర్సుల్లో బాగా నైపుణ్యాన్ని సంపాదించి, మెలకువలు నేర్చుకొని రాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా సెట్-శ్రీ సీ.ఈ.ఓ ప్రసాదరావు మాట్లాడుతూ యువత వారి విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా వచ్చిన ఉద్యోగ అవకాశం చిన్నదైనా పెద్దదైనా ముందుగా ఉద్యోగంలో చేరి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని అనుభవాన్ని సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి సుధ, కళాశాల ప్రిన్సిపాల్ సూర్య చంద్రరావు, నెహ్రూ యువకేంద్రం యూత్ ఆఫీసర్ ఉజ్వల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పిబి శ్రీనివాస్, సెట్-శ్రీ సీ.ఈ.ఓ ప్రసాదరావు, జిల్లా టూరిజం ఆఫీసర్ ఎన్ నారాయణరావు, కళాశాల ప్రతినిధి కృష్ణారావు, ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ పద్మావతి, కళాశాల కోఆర్డినేటర్ వాణి కుమారి తదితరులు ఉన్నారు.

సచివాలయవ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : గ్రామ సచివాలయవ్యవస్థ.. రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శమని పాత పట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని చొర్లంగి గ్రామంలో40 లక్షల రూపాయిలతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ సచివాలయం, 21.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర నూతన భవనములను పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి శుక్రవారం ముఖ్య అతిథిగాపాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ మహాత్మగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను స్థాపించారని దీనితో బాటుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా గ్రామ వాలంటీర్ల వ్యవస్థను తీసుకు వచ్చి, తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు నేరుగా చేరుతున్నాయని గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొనియాడారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుదని, రైతును రాజు చేయాలన్న మహా నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన దిశగా రైతన్నల సంక్షేమం కోసం జననేత జగనన్న వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని రైతులకు ఏ కష్టం రాకూడదన్న ధృడ సంకల్పంతో జగనన్న గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వారి గడప ముంగిటకే సేవలను అందిస్తున్నామన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా లివైయస్సార్ రైతు భరోసాలి పథకం ద్వారా ఏటా పెట్టుబడి సాయంగా రూ.13,500లు రైతన్నలకు, కౌలు రైతులకు అందజేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే తన సంకల్పంగా రాష్ట్ర అభివృద్ధి కి కృషి చేస్తున్న మన జగనన్నను మనమంతా మళ్ళీ మళ్ళీ ముఖ్య మంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ మండలకన్వీనర్ పి ఏ సి ఎస్ అధ్యక్షులు

అంద వరం వెంకట్ సురేష్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, వైస్ ఎంపీపీ వంగ పల్ల సావిత్రి చిన్నారావు, సర్పంచ్‌లు ధర్మాన లక్ష్మి దనంజయ రావు, సి హెచ్ నర్సింహా మూర్తి, వంజరావు ఆరుద్ర జ్యోతి స్వరరావు, వైస్సార్సీపీ సచివాలయ కన్వీనర్‌లు రెడ్డి జగదీశ్వర రావు, గడియాసుదీర్, తాత మురళిదర్, సిహెచ్ రామకృష్ణ, ఎల్ శ్రీనివాస్ రావు, ఈఓపిఆర్‌డి పి.నాగమణి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్థులు, రైతులు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో బీసీలకు 90 ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలి

బీసీ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, వెంగళరావు యాదవ్

విశాలాంధ్ర-నరసన్నపేట: 2024వ సంవత్సరంలో జరిగే శాశనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిసిలకు సుమారు 90ఎమ్మెల్యే స్థానాలు, 13ఎంపి స్థానాలు కేటాయించాలని బిసి సంక్షేమ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, లాక వెంగళరావు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్ర ప్రారంభించిన బిసి కమిటీ నరసన్నపేట పట్టణాన్ని సందర్శించారు. ఈ

సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతినిధులు కమిటీ సభ్యులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు, వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా నుండి తిరుపతి వరకూ సుమారు 40రోజులు సాగే ఈ రథయాత్రలో బిసిలకు వైసిపి ప్రభుత్వం చేసిన అన్యాయాలను వివరించి, వచ్చే శాశనసభ ఎన్నికల్లో బిసిలకు పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు, నూకాలమ్మ, ప్రతినిధులు నాగేశ్వర రావు, నర్సింగరావుతోపాటు స్థానిక టిడిపి ప్రతినిధులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, పీస కృష్ణ, బెవర రాము, సరిపల్లి మధుసూధనరావు, జామి వెంకటరావు, శిమ్మ లక్ష్మణరావు, పూణ్ణ వేంకటేశ్వర రావు, రామలక్ష్మీ, చలపాక మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

12 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-మందస : మండలం తాళ్లగురంటి పంచాయతీ గౌడగురంటి గ్రామానికి చెందిన 12 వైసిపి కుటుంబాలు, బోగాడ దేవరాజు, కొండా త్రినాథ్, బౌరి దంబురు, నాయక గోపాల్, కేశవ నాయక్, భౌరి నర్సింగ్, జన్న సింహాచలం, కె. కామరాజు, కె. భిమ్మో, కొండా కురేషి, స్వచ్ఛందంగా పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ఇంఛార్జి గౌతు శిరీష ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరారు. వారికి గౌతు శిరీష పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ పై నమ్మకంతో వచ్చిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని, కలిసికట్టుగా వైసిపి అక్రమాలను ఎదుర్కొందామని ఈ సందర్భంగా అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే గిరిజన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మందస మండల అధ్యక్షుడు దుర్యోధన, ప్రధాన కార్యదర్శి రుద్రయ్య, లింగరాజు, ముడిమంచి నవీన్, బిసి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఈనెల 11వ తేదీన గోరువాని చెరువులో తెప్పోత్సవం

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో కొత్తవీధి ఎదురుగా వున్న గోరువాని చెరువులో ఈనెల 11వ తేదీన శ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామివారి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించబడుతుందని ఎంపిటిసి, నేతింటి రాజేశ్వరరావు, వార్డ్ మెంబర్, బి.లోకనాథశర్మ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కార్తీక మాసం నాల్గవ సోమవారం సంధర్భంగా నిర్వహిస్తున్న ఈ తెప్పోత్సవం కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

ప్రకృతి సాగు కాయగూరల అమ్మకాలు

విశాలాంధ్ర-కొత్తూరు : స్థానిక ఎంపిడిఓ కార్యాయం అవరణలో శుక్రవారం ప్రకృతి సహజ సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు, ఇతర ఉత్పత్తుల అమ్మకాలను నిర్వహించారు. ఈ స్టాల్‌లో అరటి, జునుములు, కాకర, రాగులు, సాము, టమోటా బ్లాక్ రైస్, వంకాయలు, రాగి బిస్కట్లు, బాస్మతి బియ్యం, చిరుధాన్యాల బిస్కట్లు, పెండలం, కర్ర పెండలం, బొప్పాయి తదితర ప్రకృతి సాగు కూరగాయలు, ఇతర ఉత్పత్తులను అమ్మకాలు జరిగాయని ఏం.టి.సూర్యనారాయణ ఏం.టి చిన్నమ్ముడులు తెలిపారు. యూనిట్ ఇంచార్జీలు చిన్నమ్మి, జగన్, శ్రీనివాస్‌రావు, మొకలింగంలు అమ్మకాలు చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని మండల బిజేపి అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలో గల కస్తూరిపాడు పంచాయతీలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందని, వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల లబ్ధి చేకూరడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం లబ్ధిదారులకు ప్రధానమంత్రి జన్ అరోగ్య యోజన కార్డులను, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్‌ను అందజేశారు. అంతకుముందు కేంద్రపథకాలను వివరించే 2024 సంక్షేమ క్యాలండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితర నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబును గెలిపిద్దాం- రాష్ట్రాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్రంలో చంద్రబాబు పాలన రాకపోతే ఈ రాష్ట్రంలో సామాన్యులు బతకడం కష్టం అవుతుందని, ఇప్పటికే రాష్ట్రం మరో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని, చంద్రబాబును గెలిపించి రాష్ట్రాన్ని కాపాడు కుందామని మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పాడ జయరాం అన్నారు. శుక్రవారం మండలం హరిశ్చంద్రపురం గ్రామ పంచాయతీ చిన్న హరిశ్చంద్రపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను టిడిపి నాయకులతో కలిసి అందజేశారు. అలాగే ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానూ చేపట్టబోయే పథకాలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట అప్పన్న, బమ్మిడి పాల్గుణరావు, ఉప్పాడ చలపతిరావు, ఉప్పాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం చీపుర్లపాడు, కోటబొమ్మాళి, తిలారు, సరియాపల్లి తదితర గ్రామాల్లో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

16, 17న కళింగాంధ్ర సాహిత్య సమాలోచన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : కళింగాంధ్ర కథ, నవల, కవిత్వం, నాటకం రంగాలకు సంబంధించి ఈనెల 16, 17 తేదీల్లో స్థానిక ఒక ప్రైవేటు హెూటల్లో సమాలోచన కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ముగింపు కార్యక్రమంలో వైయస్సార్ జీవన సాఫల్య పురస్కార గ్రహీతలకు సత్కారం జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల సమావేశాలకు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. రచయిత, జర్నలిస్ట్ నల్లి ధర్మారావు అధ్యక్షతన జరిగే ప్రారంభ కార్యక్రమానికి, ప్రముఖ ఆచార్య కొలకలూరి ఇనాక్, డాక్టర్ ఈమని రాణి శర్మ ఆత్మీయ అతిథులుగా హాజరవుతారు. అనంతరం సమాలోచనలు ప్రారంభమవుతాయి. రచయిత్రి కేఎస్ మల్లీశ్వరి అధ్యక్షతన కథా ప్రక్రియపై సమాజం ఉంటుంది. దీనికి వాడ్రేవు చినవీరభద్రుడు, డాక్టర్ కే ఉదయ్ కిరణ్ ఆత్మీయ అతిథులు. చీకటి దివాకర్ అధ్యక్షతన నవలపై జరిగే చర్చకు అట్టాడ అప్పలనాయుడు, సిరంశెట్టి కాంతారావు, దుప్పల రవికుమార్ ఆత్మీయ అతిథులుగా హాజరవుతారు. జి.లక్ష్మీనరసయ్య అధ్యక్షతన కవిత్వంపై జరిగే చర్చకు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సుంకర గోపాలయ్య, గార రంగనాథం, బాల సుధాకర్ మౌళి ఆత్మీయ అతిథులుగా పాల్గొంటారు. కందిమల్ల సాంబశివరావు అధ్యక్షతన నాటక ప్రక్రియపై చర్చ ఉంటుంది. డాక్టర్ దీర్ఘాసి విజయ భాస్కర్, కృష్ణ ప్రసాద్ ప్రసంగిస్తారు. ముగింపు సభలో డాక్టర్ వైయస్సార్ జీవన సాఫల్య పురస్కార గ్రహీతలు కరణం మల్లీశ్వరి, ఎడ్ల గోపాలరావు, అట్టాడ అప్పలనాయుడు, కోన సన్యాసులకు రెవెన్యూ మంత్రి ధర్మాన చేతుల మీదుగా సత్కారాలు జరుగుతాయి. ఈ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు వివేకానంద అవార్డు గ్రహీత గురుగుబెల్లి లోకనాథం, రచయితలు దాసరి రామచంద్రరావు, చింతాడ తిరుమలరావు, కంచరాన భుజంగరావు, చిట్టి వెంకటరావు నిర్వహిస్తారు. అనంతరం సుంకిరెడ్డి గురజాడ వ్యాస సంకలనాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, బి వి ఏ రామారావు నాయుడు రచనల సంకలనాన్ని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సూర్యచంద్రరావు ఆవిష్కరిస్తారు.

వినియోగదారుడా... ఇంకెప్పుడు మేల్కొంటావు..?

విశాలాంధ్ర-హిరమండలం : వినియోగదారులకు కొంతమంది వ్యాపారులు మోసాలు చేసినప్పటికీ కొనే వస్తువులు నాణ్యమైనవి అందజేయక పోయినా కొనే వాటికి బిల్లు అందజేయక పోయిన ఇంకెప్పుడు మేల్కొంటావ్ వినియోగదారుడా అని మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ పిలుపు నిచ్చారు. హిరమండలం పెద్ద కోరాడ వీధికి చివరిలో ఉన్న శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు శుక్రవారం డిగ్రీ విద్యార్థులకు రాష్ట్ర వినియోగదారుల హక్కుల కమిషనర్ సివిల్ సప్లైస్ వారు పిలుపుమేరకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు పైన వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఏవి సురేష్ అవగాహన కల్పించారు. కొనుగోలుదారులు వస్తువు కొనుగోలులో చైతన్యంగా ఉండాలని, కొనే బిల్లులు భద్రపరుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి గోపాల్‌రావు మాస్టారు మాట్లాడుతూ వినియోదారుల హక్కులకు రక్షణ ఉందని ఆ రక్షణను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో జి సురేష్, అధ్యాపకులు గజపతిరావు, బి సురేష్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చూడండి : ఎంపీపీ

విశాలాంధ్ర-సోంపేట : ఖరీఫ్ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం రైతులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సలహా మండలి నెల వారీ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ గత ఏడాది రైతులకు ఎదురైన ఇబ్బందులు ఈ ఏడాది పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ కూర్మారావు, ఇరిగేషన్ ఇంజనీర్ సూర్యప్రకాష్, పశువైద్యాధికారి శిరీష, వైస్ ఎంపీపీలు గుర్రాల శ్రీనివాస్, ప్రేమ్‌కుమారి, ఎంపీడీఓ బి.వెంకటరమణ, రౌతు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి సీఎం ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-నందిగాం : వికలాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని నందిగాం ఎంపీపీ శ్రీరామమూర్తి తెలిపారు. శుక్రవారం నందిగాం భవిత కేంద్రం వద్ద జరిగిన వికలాంగుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు. వికలాంగ విద్యార్థులు భవిష్యత్తులో తమ కాళ్ళ మీద నిలబడే విధంగా ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని వారికి కుటుంబ సభ్యులకు అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తుందని వినియోగించుకొని వికలాంగుల సంక్షేమానికి తల్లిదండ్రులు పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా వికలాంగ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబులు, వినికిడి యంత్రాలు, నీటి బాటిళు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్న జాగారం ఎంపీటీసీ సభ్యులు అంబోధి విష్ణు, ఐ డి ఉపాధ్యాయురాలు ఎనకాల రాణి, నందిగాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రుంకు జనార్ధన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు చేయాలి

ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎస్‌విఈఈపి నోడల్ అధికారి, డి ఎల్ పి ఓ ఐవి రమణ

విశాలాంధ్ర-కవిటి: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు గా నమోదు చేయాలని ఎస్‌విఈఈపి నోడల్ అధికారి,డి ఎల్‌పిఓ ఐవి రమణ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం కవిటి తాహాసిల్దార్ కార్యాలయంలో జిల్లాకలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌విఈఈపి నోడల్ అధికారి ఐవి రమణ మాట్లాడుతూ ఎస్ విఈఈపి అనే ప్రోగ్రాం కింద 18ఏళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయి ఉండాలని,ఓటరుగా నమోదైన ప్రతి వ్యక్తి ఓటింగ్‌లో పాల్గొనేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి వ్యక్తి కూడా ఓటింగ్‌లో పాల్గొవాలి ఇది ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు,18 సంవత్సరాలు నిండినటువంటి విద్యార్థులు,సామాజిక సంఘాలు, వివిధ రకాలైనటువంటి వృత్తులు చేపట్టేవాళ్ళు, వ్యాపారస్తులు,కుల పెద్దలు వీళ్లంతా కూడా ఇందులో పాల్గొని తప్పనిసరిగా ఓటరు గా నమోదు చేయించాలి నమోదుగా అయినటువంటి వ్యక్తి చేత ఓటింగ్‌లో పాల్గొనెల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సిల్దార్ పి. రామచంద్రరావు, బి ఎల్‌వోలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయడం నేరం

విశాలాంధ్ర-మందస : బాల్య వివాహాలు జరిపించడం గాని , ప్రోత్సహించడం గాని నేరమని, పెళ్లీడు వచ్చిన వారిని వివాహాలకు ప్రోత్సహించాలని సెర్ప్ ఎ.పి.ఎం బి.ప్రసాద రావు అన్నారు. శుక్రవారం మండలం రాయికోల గ్రామంలో జెండర్ కార్యక్రమాలపై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలకు వ్యక్తిగత గౌరవం, బాల్య వివాహాల రద్దు, ఆడ మగ వ్యత్యాసం, బాలికల అక్రమ రవాణా, మహిళలకు పురుషులతో సమానంగా విద్య కల్పించడం, మహిళల గృహహింస, వంటి వాటిపై స్వయంసహాయక సభ్యులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపి గణపతిరావు, బివోఎ జగబందులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి 9వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం బైపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనరు తెప్పల సాయిరాం, బైపల్లి రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రతి ఏడాది నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ రావాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : ముఖ్యమంత్రి జగన్ ఈ రాష్ట్రానికి మళ్లీ సిఎంగా రావాలని కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి పిలుపు నిచ్చారు. కంచిలి మండలం జిల్లుండ గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించాలన్న తపన ప్రతి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్న ధృడసంకల్పం, ప్రతి విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న సంకల్పం ఉన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. ఇటువంటి నాయకుడు మళ్లీ మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావాలని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర ప్రధాన్, కెబి నౌగాం సర్పంచ్ శ్రీనిత్య జన్ని, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, లదుకేశవపాత్రో, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సోంపేట : మండలం గొనకపాడు హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని లావేటి సత్య బెంచీపై నుంచి కిందపడి తీవ్ర గాయాలవ్వడంతో మాకన్నపురంనకు చెందిన ఎంఎస్ఎఫ్ సంఘం గురువారం 8500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

గ్రామపంచాయతీ పరిపాలన చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కవిటి : గ్రామపంచాయతీ పరిపాలన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని డిఎల్‌పిఓ ఐ వి రమణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిపాలన, సెక్షన్లు, గ్రామపంచాయతీ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రాహి, ఎంఓ టి.అబ్దుల్‌ఖాన్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో వార్షిక తనిఖీ

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రంలోని కవిటి మేజర్ గ్రామ పంచాయతీలో టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ వి రమణ వార్షిక తనిఖీ ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను పరిశీలించారు.సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బందికి,సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం ఈవో జి.వీరభద్ర స్వామి,డీఎల్పివో ఆఫీస్ సీనియర్ సహాయకులు పండా,పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేసిన చరిత్ర చంద్రబాబుకు లేదు

వైఎస్సార్‌సీపీ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి కృపారాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మోసం చేయటానికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, స్థానిక మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వర రావులు అన్నారు. వీరు శనివారం మండలం నీలంపేట సచివాలయంలో మండల పార్టీ అద్యక్షుడు నూక సత్యరాజు అద్వర్యంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగన్, పల్లినిద్ర కార్యక్రమంల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడంలో ఎప్పుడు ముందుండే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరో వనూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు పల్లినిద్ర ద్వారా గుర్తించి ఆ సమస్యలు వెంటనే పరిష్కరించటం జరుగుతుందని మండల స్థాయి నాయకుడు రాత్రి ఇక్కడే ఉండి ప్రజా సమస్యలు తెలుసుకోవటం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు ఆయన ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, రాష్ట్ర కళింగకర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరాజు, ఎంపీటీసీ చెంచులతో కలిసి పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌సీ కన్వీనర్ గడ్డవలస నాగభూషణ రావు, వైకాపా నాయకులు కవిటి రామరాజు, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, కోతి చిన్నారావు, తర్ర రమణ తదితరులు పాల్గొన్నారు.

సేవలే మనకు గుర్తింపునిస్తాయి : ఎంపీడీవో ఫణీంద్రకుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఏ ఉద్యోగి అయినా ప్రజలకు అందించిన చేసిన సేవలే వారికి గుర్తింపు నిస్తాయని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ అన్నారు. చీపుర్లపాడు సచివాలయంలో పశు సంవర్థక సహాయకులుగా పని చేసి ఇటీవల పదోన్నతిపై కురుడు వెటర్నరీ అసిస్టెంట్‌గా వెళ్ళిన కుటికుప్పల ముకుందరావును శుక్రవారం సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామిలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు బాగులేదని ముకుందరావు ఏ సమయంలో పిలిచిన వెంటనే వచ్చి పశువులకు వైద్యం అందించేవారని అలాగే ప్రభుత్వం పాడిరైతులకు అందించిన సంక్షేమ పథకాలను సకాలంలో అందించి ప్రజల మన్ననలు పొందారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, డిడివో రమేష్, సచివాలయ సిబ్బంది ప్రవీణ్, మహేష్, వనజాక్షి, శ్రీను, రామ్యక్రిష్ణ, నారాయణమ్మ, పుష్పలత, మురళి, మహాలక్ష్మి, గ్రామ వలంటీర్లు సనపల వెంకటరావు, నేతింటి శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఓట్లునుతొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

టిడిపి మండల పార్టీ అద్యక్షుడు రమేష్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలో పలు బూతులలో అధికార పార్టీకి చెందిన కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫారం-7ను ఉపయోగించి టిడిపికి సానుబూతిపరులైన ఓట్లును తొలగిస్తున్నారని స్థానిక టిడిపి మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ శుక్రవారం స్థానిక తహసీల్ధార్ జామి ఈశ్వరమ్మకు పిర్యాదు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులతో టెక్కలి నియోజకవర్గంలో చాలా బూత్‌లలో సదరు బూత్‌లకు సంబంధం లేని కొంతమంది వ్యక్తులు టిడిపి కార్యకర్తలు, టిడిపికి సానుభూతిపరుల ఓట్లును ఫారం-7ను అన్‌లైన్‌ద్వారా సమర్పించి ఓట్లు తొలగించారని బిఎల్‌వోలుద్వారా గుర్తించామని, వీటిపై ధర్యాప్తు జరిపి ఇటువంటి తప్పుడు వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోగలరని తహసీల్ధార్‌కు కోరారు. ఈయనతో పాటు టిడిపి నాయకులు మజ్జి కృష్ణారావు, మెట్ట మోహనరావు, తంగుడు చక్రధరరావు, పాగోటి ముత్యరాజు, బొడ్డాపు రాంబాబు, జి. నర్సింగరావు, మట్ట సూరినారాయణ తదితరులు ఉన్నారు.

సంక్షేమం అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

- జడ్పీ చైర్‌పర్సన్ విజయమ్మ

విశాలాంధ్ర-కవిటి : సంక్షేమం అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని జడ్పీ చైర్ పర్సన్ విజయమ్మ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కుసుంపురం గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ప్రచార కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్ పర్సన్ విజయమ్మ పాల్గొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన గూర్చి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందించిన సేవలు, సంక్షేమం, అభివృద్ధిని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్,సీడాప్ చైర్మన్ శాడి శ్యాం ప్రసాద్ రెడ్డి,రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వర రెడ్డి, స్థానిక సర్పంచ్ ఊర్మిళ శివ బిసాయి,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,, ఎంపీటీసీ సభ్యులు కర్రి పద్మావతి సత్య నారాయణ, సచివాలయ కన్వీనర్ నల్లాన శ్రీను, సచివాలయ సిబ్బంది, గృహసారథులు గ్రామ వాలంటీర్లు, వైయస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరికటకం పరిధిలో జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం నగరికటకం, బుడితి సచివాలయాల పరిధిలో శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలంటే... అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అలాగే సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఇటీవల సంభవించును తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణం ప్రభుత్వమే ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు కోరారు. ఆమదాలవలస మండలంలో మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతు పి సూర్యనారాయణ తో మాట్లాడుతూ తుఫాను వల్ల నష్టపోయిన పంట గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అధి కారులు వెంటనే నీట మునిగిన పంటను పరిశీలించి వారికి త్వరితగతిన నష్టపరి హారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మొన్నటి వరకు తీవ్రమైనటువంటి ఎండలతో నష్టపోయిన రైతులు నేడు అకస్మాత్తుగా వచ్చిన ఈ తుఫా ను వల్ల మరింత నష్టపోయారని దీనిని ప్రభు త్వం గమనించి నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని, అలాగే ప్రభుత్వం నష్ట పరి హారం అని ప్రకటనలు తప్ప క్షేత్రస్థాయిలో అది అమలు అవడం లేదు అని అన్నారు. మాటలు చెబుతూ చేతల్లో డొల్లతనం చూపి స్తున్న ఈ ప్రభుత్వం రైతుల పట్ల అవలంబి స్తున్న తీరు అధ్వానంగా ఉందన్నారు ఈ ద్వంద వైఖరికి స్వస్తి పలికి పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయిన రైతులను ఆదుకొని తడి చిన ధాన్యాన్ని ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డే పల్లి గోవింద గోపాల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు లఖినేని సాయి రాం, సనపల వాసుదేవ రావు, పప్పల అప్పారావు, రైతు పి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల కేసును చేధించిన పోలీసులు

విశాలాంధ్ర-గార : ఎస్‌బీఐలో మాయమైన బంగారు ఆభరణాల ఉధాంతం పోలీసులు చేధించారు. దీనిపై జిల్లా ఎస్పీ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గార మండల కేంద్రంలో ఉన్న స్టేట్ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్ గా పనిచేస్తున్న ఉరిటి స్వప్న ప్రియ బ్యాంకులో ఉన్న బంగారం భద్రపరిచే గదిలో ఒంటరిగా ఉండడం చూసిన మరో వ్యక్తి ముంజు సురేష్ ఎందుకు మీతో లేరు అని బ్యాంకు మేనేజర్ చెల్లాపు రాధాకృష్ణ అడగగా ఆమె సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆమె కదలికలను గమనించి బ్యాంకులో ఉన్న బంగారం బ్యాగులను తనిఖీ చేయగా 86 బ్యాగులు నిర్దిష్ట స్థలంలో లేనిట్లుగా గమనించిన ఆయన, స్వప్న ప్రియను ప్రశ్నించారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు కారణంగా తన సహచ ఉద్యోగి అయిన ముంజు సురేష్, ఆమె సోదరుడు కిరణ్‌బాబు, మరో అపరిచిత వ్యక్తి సాయంతో పొన్నాడ తిరుమలరావు (లోహితాక్షి లోన్స్ కన్సల్టెన్సీ సర్వీసు) మొత్తం బ్యాగులు ఆయనకు అందించినట్లు ఆమె తెలిపారు. అనంతరం బ్యాంకు వారు ఈ విషయంపై విచారణ చేపట్టగా 26 బ్యాగులను బ్యాంకు వారికి అప్పగించినట్లు తెలిపారు. తరువాత సుమారు 7,146గ్రాముల బంగారు వస్తువులు విలువ సుమారు రూ.4కోట్ల7లక్షల33వేలు 340లను స్వప్న ప్రియ ముంజు సురేష్ సహకారంతో పొన్నాడ తిరుమలరావు, ఆమె సోదరుడు కిరణ్‌బాబుతోపాటు అపరచిత వ్యక్తితో కలిసి బ్యాంకు లో తాకట్టుపెట్టుకున్న ఖాతాదారుల బంగారాన్ని దొంగతనం చేసి నేరపూరిత చర్యతో వారి సొంతానికి వాడుకున్నట్లు ఖాతాదారుడు తోటకూర రమణమూర్తి రాజు గారు పోలీలకు నవంబర్ 30న ఫిర్యాదు చేశారు. ఈ నేరాన్ని జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక తీవ్ర నేరగా పరిగణించి ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ అప్పగించారు. విచారణ చేపట్టిన డీఎస్పీ బి. విజయ్‌కుమార్ దర్యాపు నిర్వహించిన స్వప్న ప్రియ సోదరుడుతో కలిసి పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టగా నష్టపోయినట్లు, బ్యాంకు పనిపై వచ్చిన పొన్నాడ తిరుమలరావును పరిచయం చేసుకొని అధిక మొత్తంలో కమిషన్‌లు ఇస్తామని సహచర ఉద్యోగి సురేష్ సహకారంతో బంగారం బయటకు తీసి తిరుమలరావుకు అందజేశారు. తీసిన మొత్తాన్ని పలు ప్రైవేటు బ్యాంకులలో తాకట్టుపెట్టారు. ఈ విధంగా సుమారు రూ.1.5కోట్ల రూపాయిలను

స్వప్నప్రియ, సోదరుడు కిరణ్‌బాబు, రాజారావుతోపాటు ఆమె చెప్పిన వ్యక్తులకు నగదు రూపంలో ఇచ్చినట్లు రూ.2.5కోట్లను ట్రాన్స్‌ఫర్ చేసినట్లు దర్యాప్తులో ఎస్పీ వివరించారు. ప్రధాన నింధితురాలు స్వప్నప్రియ ఉరివేసుకొని మృతిచెందగా కిరణ్‌బాబు, పొన్నాడ తిరుమలరావు, శంభాన రాజారావు, కొండాల గణపతిరావు, కాకర్ల తారకేశ్వరరావు, మార్పు వెంకటరమేష్, మొదలవలస మోహన్‌చంద్‌లను డీఎస్పీ బృందంతో ముద్దాయిలను డిసెంబర్ 7వ తేదీన అరెస్టు చేసి బ్యాంకులో పోయిన 60 బంగారు బ్యాగులను, పొన్నాడ తిరుమలరావు వద్ద గతంలో స్వప్నప్రియ ఇచ్చి 24.5గ్రాములు బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న ముంజు సురేష్ ను అదుపులోకి తీసుకోవాల్సి ఉందని ఎస్పీ వివరించారు.

చీమలవలసలో మళ్లీ జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: పేదవానికి ప్రభుత్వం అందించే లబ్ధి నేరుగా వారి ఖాతాలకే చేరాలని ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్దిదారికి పథకం అందేలా చేస్తున్నారని చీమలవలస మాజీ సర్పంచ్, కృష్ణాపురం పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్ర వారం గ్రామంలో మళ్లీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వాలంటరీ, గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రతి పేదవానికి నేరుగా ఇంటి వద్దకే వచ్చి సంక్షేమ పథకం అందిస్తున్న అంశాన్ని గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు లకు నేరుగా సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు గ్రామ ప్రజలకు కావలసిన ఏ పని అయినా గ్రామస్థాయిలోనే పరిష్కారం సచి వాలయ వ్యవస్థ ద్వారా జరుగుతుందని వివరించారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని కోరారు. ఎన్నో సంక్షేమ కార్య క్రమాలకు బటన్ నొక్కి మన ఖాతాలో డబ్బులు జమ చేస్తున్న వైసిపి పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి అంద రూ ఆదరించాలని కోరారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాలి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి దేవేందర్ రావు అన్నారు. శుక్రవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రధానోపాధ్యాయుడు గణపతి రావు నేతృత్వంలో ఎంఈఓలు పద్మనాభం, దేవేందరరావుల ఆధ్వర్యలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దేవేందర్, పద్మనాభంలు మాట్లాడుతూ తల్లిదండ్రుల్లో పౌష్టికాహార లోపం వలన ముఖ్యంగా ఐరెన్, అయోడిన్ తీసుకోకపోవడం వలన అనేక సమస్యలు ఏర్పడతాయని వాటిని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం పిలుపు నిస్తుందని తెలిపారు. అనంతరం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రకరకాల ఆటలపోటీలను పెట్టిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉపాధ్యాయులు ఝాన్సీరాణి, శివప్రసాద్, సచివాలయం మహిళా పోలీసు భారతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు బలోపేతం చేయండి..

మెప్మా పి.డి కిరణ్ కుమార్..

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజా భాగస్వామ్యం పెంపొందింపజేయాలని మెప్మా పి.డి ఎం.కిర ణ్ కుమార్ సూచించారు. ఈమేరకు శుక్రవా రం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో సమీక్షించారు. ఇందులో భాగంగా జగనన్న కాలనీ లే అవుట్ల లో ఇండ్ల నిర్మాణాల పురోగతి, రూ.35 వేల రూపాయ ల అదనపు ఋణం మంజూరు, పట్టణ ప్రగ తి యూనిట్ ఏర్పాటు, ఆడుదాం ఆంధ్రా లో ఔత్సాహిక క్రీడాకారుల నమోదు, ఏపీ టిడ్కో లబ్దిదారులకు బ్యాంకు రుణాల అనుసంధా నం, మహిళా స్వయం సహాయక సంఘాల, స్లం సమాఖ్యల, పట్టణ సమాఖ్య తీరుతెన్ను ల, పి.ఎం. స్వనిధి, జగనన్న తోడు లక్ష్యాల పై సిబ్బందితో సమీక్షించారు. జగనన్న లే అవుట్ కాలనీలలో జనవరిలో జరుగు సాముహిక గృహ ప్రవేశాలకు గాను 438 ఇండ్లను సంసిద్ధం చేస్తున్నట్లు వివరించారు. సమీక్షలో హౌసింగ్ ఏ.ఈ డి.సన్యాసిరావు, మెప్మా జిల్లా కార్యాలయ సిబ్బంది బి.రామా రావు, బి.భాస్కరరావు, పి.విజయకుమారి తదితర వార్డు సచివాలయం ఇంజనీరింగ్ కార్యదర్శులు, స్థానిక మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నాడు అన్నారు... నేటికీ ప్రారంభం కాలేదు...!

- నేడే మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్న కార్యక్రమాలు, పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరగక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.నా డన్నారు, నేటికీ ప్రారంభం లేదు దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలను రూపు రేఖల్ని మార్చేందుకు నాడు నేడు ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలతో ప్రైవేటు పాఠశాలలు దీటుగా తయారవడంతో పాటు విద్యార్థులు బాగా చదువుకునేందుకు వీలు పడుతుందని పాలకులు పదే పదే చెబుతున్నారు. వాస్తవ పరిస్థితుల్లో నాడు నేడు పనులు సకాలంలో జరిగే పరిస్థితి కనిపించడం లేదు. స్పీకర్ స్వగ్రామంలోని నాడు నేడు పనులు నత్త నడకన సాగుతున్నాయి అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఉన్నత పాఠశాల గదులు మరమత్తు అదనపు గదులు ప్రహరినిర్మాణం పనులకు కోటిన్నరపైనే మంజూరు అయింది. రెండేళ్లయిన ఇంకా పనులు పూర్తిగా లేదు. ఇదిలా ఉంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తరగతి గదులు మరమత్తు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర మౌలిక సదుపాయాల కోసం దాదాపుగా 70 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఈ పనులు కోసం స్పీకర్ తమ్మినేని సీతారాం 2022 నవంబరు నెలలో శంకుస్థాపన చేశారు. అయినప్పటికీ నేటికీ పనులు పూర్తికాలేదు. పూర్తి చేసుకున్న టాయిలెట్లకు డోర్స్ లేకపోవడంతో పనులు పూర్తిగా పాడవుతున్నాయి. దీంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. కనీసం మరుగు దొడ్లయిన అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేయలేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులను సైతం టాయిలెట్లు లేక సమీప తోటల్లోకి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రుల కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు సర్వ శిక్ష అభియాన్ అధికారులకు కూడా పట్టించుకోని పరిస్థితి. స్పీకర్ ఇలా కాలో పనులు నత్త నడకన జరుగుతుంటే మిగతా చోట్ల పరిస్థితి ఏంటన్నది ప్రశ్నగా మారింది. అలాగే విధులు వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్లు, చెక్కిలు అందించడం లేదని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి అన్ని రికార్డులను వంట ఏజెన్సీ వారి వద్ద ఉంచటం, వారం ముందే గాని

సరుకులు లేవని విద్యార్థులకు అందించడం లేదని తెలిసింది. ఇక్కడ ప్రధాన ఉపాధ్యాయులు వంట ఏజెన్సీ మధ్య లోపాకారి ఒప్పందం కారణంగానే ఇటువంటి దుస్థితి నెలకొన్నట్లు తెలిసింది. ఇటువంటి పరిస్థితులను అరికట్టాల్సిన మండల విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్ట పోవడంతో ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తుంది.

– నేడు మండల సర్వసభ్య సమావేశం... ఆమదాలవలస మండలం సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన మండల సమావేశం మందిరంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ సభ్యులు హాజరుకావాలని కోరారు.

మండల అంచనా బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర-జలుమూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల అంచనా బడ్జెట్ సమావేశం ఎంపీపీ వాన గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. 2023-24 సవరణ అంచనా రూ. 21 లక్షలు కాగా, 2024- 25 రూ.24లక్షలుగా ఏకగ్రీవంగా ఆమోదించారు. నిబంధన మేరకు ఆయా శాఖల వారీగా ఖర్చు చేసేందుకు ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారుడు పైడి విఠల్ రావు, ఏఓ దామోదర్ రావు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాన్ని అందుకున్న జలుమూరు ఎస్ఐ

విశాలాంధ్ర-జలుమూరు: శ్రీకాకుళం నేర దర్యాప్తులో భాగంగా చక్కని నైపుణ్యం చూపించిన బృందాలలో గల పోలీస్ అధికారులకి, పోలీసులకి ప్రశంసా పత్రాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక అందజేశారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా జలుమూరు సబ్ ఇన్స్‌పెక్టర్ పారినాయుడు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.